ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది:29.04.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో ఇంధన సరఫరాపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమీక్షించారు. పెట్రోల్, డీజిల్ కొరతపై సామాజిక మాధ్యమంలో వస్తున్న వదంతులను నమ్మవద్దని ప్రజలను కోరారు.
2. పదో తరగతి పరీక్షా ఫలితాలను ప్రభుత్వ సలహాదారు కేశవరావు విడుదల చేశారు. మొత్తం మీద 95.15 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ములుగు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం దక్కించుకుంది.
3. రాష్ట్రంలో సంక్షోభం నెలకొంటే తమ విమర్శలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపక్వతతో స్పందించలేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు విమర్శించారు.
4. విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

----------------------------------

## Kishan Reddy on oil scarcity

రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ సరఫరాపై వస్తున్న పుకార్లను వినియోగదారులు నమ్మవద్దని, అవసరాల మేరకు నిల్వలు ఉన్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా లభ్యత పై కేంద్ర మంత్రి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులతో ఈ రోజు దిల్ కుషా గెస్ట్ హౌస్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, కొంతమంది ప్రతిపక్ష నేతలు సోషల్ మీడియాలో చేస్తున్న

ప్రకటనలు ఈ పరిస్థితి కి దారితీస్తున్నాయనీ అన్నారు. కంపెనీలకు డీలర్లు కట్టవలసిన డబ్బులు కట్టకపోవడం, ఇండెంట్ సకాలంలో పంపక పోవడం కూడా కొంత అనిశ్చితికి కారణంగా గుర్తించి, పరిస్థితిని చక్క బెట్టడానికి ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్ ధరలు పెరిగినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజల పై భారం పడనీయలేదని కిషన్ రెడ్డి చెప్పారు. ప్రజలు ఈ వేసవిలో పెట్రోల్, డీజిల్ ఇంట్లో నిల్వలు ఉంచడం భద్రత దృష్ట్యా మంచిది కాదని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసేవారిపే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలను కిషన్ రెడ్డి కోరారు.

**MSM/RNU/ HYD**

-----------------------------------

**FACTCHECK**

పెట్రోల్, డిజీల్ ధరలు పెరిగాయని పెట్రోలియం, సహజ వాయు శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు సామాజిక మాధ్యమంలో వెలువడిన వార్తలు వాస్తవం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వం ఈ ప్రకటన జారీ చేయలేదని పత్రికా సమాచార కార్యాలయానికి చెందిన ఫ్యాక్ట్ చెక్ యూనిట్ తెలిపింది. ఏదైనా ఇలాంటి వార్తలు వస్తే ప్రజలు అధికారిక వనరుల నుంచి నిర్ధారణ చేసుకోవాలని కోరింది.

**NSD**

--------------------------------

**SSC RESULTS**

తెలంగాణ పదో తరగతి ఫలితాలను ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు విద్యాశాఖ అదికారులతో కలిసి ప్రకటించారు. ఈసారి 95.15 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 5 లక్షల 28 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 4 లక్షల 97 వేల మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉత్తీర్ణత శాతం 94.07 శాతం కాగా, బాలికలు ఈసారి మెరుగైన రీతిలో 96.26 శాతం ఉత్తీర్ణత సాధించారు. ములుగు జిల్లా రాష్ట్రంలో అత్యధికంగా 99.30

శాతం ఉత్తీర్ణత సాధించగా హైదరాబాద్ 89.23 శాతంతో అట్టడుగు స్థానం పొందింది. 5 వేల 731 పాఠశాలలు చక్కటి ఫలితాలు సాధించగా 6 ప్రైవేట్ పాఠశాలలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు. విద్యా శాఖ మీ సేవ తెలంగాణ వాట్సాప్ నెంబర్ 8096958096 ద్వారా పదో ఫలితాలు సులభంగా తెలుసుకునే వీలు కల్పించింది. ఉత్తీర్ణులు కానీ విద్యార్థులు తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని మళ్లీ చదివి సప్లిమెంటరీలో ఉత్తీర్ణులు కావాలని అధికారులు సూచించారు.

**DESK**

-------------------------------

**PONNAM**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు. ఈరోజు సిద్దిపేట జిల్లా అక్కన్నపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... ధాన్యం సేకరణ, తాగునీటి సరఫరా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువగా చేరడం వంటి అంశాల్లో సహకరించేందుకు ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు.

**DESK**

---------------------------

**SRIDHAR BABU**

హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఏర్పాటు చేసిన హీనెకెన్ బిజినెస్ సర్వీసెస్ ఇండియా గ్లోబల్ క్యాపబిలిటి సెంటర్ ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. 76 వేల చదరపు అడుగుల ఈ నూతన కేంద్రం ప్రపంచంలోనే రెండవది. ఆర్థిక, డిజిటల్ సాంకేతికత, అనలిటిక్స్ లో వ్యూహాత్మక హబ్ గా అంతర్జాతీయ స్థాయిలో సేవలందించే విధంగా ఈ కేంద్రాన్ని రూపొందించారు. ప్రారంభంలో 300 అత్యున్నత స్థాయి ఉద్యోగాలు లభిస్తాయి, భవిష్యత్ లో 1600 ఉద్యోగాలకు విస్తరింపజేస్తారు. 70 దేశాల్లో సేవలతో

150 ఏళ్ల చరిత్ర కలిగిన హిసెకెన్ ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా రాష్ట్ర పారిశ్రామిక స్థాయిని గణనీయంగా పెంచుతుందని భావిస్తున్నారు.

**DESK**

-------------------------------

**KTR**

రాష్ట్రంలో సంక్షోభం నెలకొంటే తమ విమర్శలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెకిలి ఆనందం పొందుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు అన్నారు. రైతుల మీద ప్రేమ ఉంటే.. రైతు భరోసాను వాయిదాలుగా ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా తారక రామారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో 140 మంది గురుకుల విద్యార్థులు మరణించారని, విద్యుత్ కోతలు మళ్లీ మొదలయ్యాయని అన్నారు.

**DESK**

-----------------------------

**DEFAMATION**

తనపై నిరాధారమైన అవినీతి ఆరోపణలు చేశారంటూ బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, తారక రామారావు తదితరులపై ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానంలో పరువు నష్టం దావా వేశారు. తాను లంచం అడిగాననే చేసిన ఆరోపణలు కల్పితమని ఆయన అన్నారు. విద్వేశపూరిత రాజకీయాలు మానుకోవాలని లేని పక్షంలో తీవ్ర న్యాయ, రాజకీయ పరమైన పరిణామాలు ఎదుర్కొవలసి ఉంటుందని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.

**DESK**

----------------------------------

**BHATTI**

విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించేందుకు వీలుగా ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. నెలవారిగా ఇంతకుముందు 700 కోట్లు విడుదల చేయగా ఈసారి వెయ్యి కోట్లకు పెంచారు. ఈ నిధులతో 2025 అక్టోబర్ వరకు పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు జీపీఎఫ్ బకాయిలతో పాటు మెడికల్ బిల్లులు, ఉపకార వేతనాలు తక్షణం చెల్లిస్తారు. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చడం పాలనలో ఉద్యోగుల ప్రాముఖ్యాన్ని సూచిస్తున్నదని అధికారులు పేర్కొన్నారు.

**DESK**

-----------------------------------

**WEATHER**

తెలంగాణలో రాగల నాలుగు రోజుల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మాదిరి వర్షం కురవ వచ్చునని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ఈరోజు పెనుగాలులతో కూడిన వడగాళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్, నిజామాబాద్ తో సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన గాలులతో వర్షం పడే అవకాశం ఉందని పేర్కొంది. ఉష్ణోగ్రతలు అధికంగానే ఉన్నా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వచ్చే నాలుగు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

**DESK**

------------------------------

**RAMCHANDER**

దేశ యువత ఉద్యోగాలు అడిగే స్థితి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. డాక్టర్ శోభా ఫౌండేషన్ ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో మాట్లాడుతూ.... ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, ముద్రా యోజన వంటి పథకాలు మహిళలు. యువతలో ఔత్సాహిక పారిశ్రామికత పెంపొందిస్తున్నాయని తెలిపారు.

**DESK**

-----------------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 29TH APRIL, 2026**

**MSV:HR (Released at 15:52)**

**PAGE NO: 01**

**<u>KTR:</u> During a BRS joining ceremony for Kalwakurthy leaders, Working President KTR slammed Chief Minister Revanth Reddy for his "sadistic pleasure" remarks regarding public criticism. KTR stated it is shameful for a CM to find joy in people's suffering while the state faces crises. He highlighted that under Congress rule, 140 Gurukul students died, power cuts returned, and Rythu Bandhu payments remained stalled. KTR further criticized the government's failure to procure crops, leaving grain to rot in the rain to avoid paying bonuses. He noted that the High Court's ruling on fee reimbursement arrears has endangered students' futures. KTR concluded that despite claiming to be a "changed man," the CM remains indifferent to the hardships of farmers and students. DESK 10**

**<u>SSC RESULTS:</u> The Telangana SSC results were officially announced today by government advisor K. Keshav Rao and education officials, revealing an impressive overall pass**

**percentage of 95.15%. Out of the 5.28 lakh students who appeared for the exams held between March and April, nearly 4.97 lakh passed, with girls outperforming boys at 96.26% compared to 94.07%. Mulugu district secured the top spot with a 99.30% pass rate, while Hyderabad recorded the lowest at 89.23%. While 5,731 schools achieved a perfect pass record, six private schools unfortunately saw zero passes. Beyond checking the official website, the education department introduced a first-of-its-kind WhatsApp service via the "MeeSeva Telangana" number 8096958096 for easy access to results. Authorities congratulated the successful candidates and encouraged those who failed to remain resilient and focus on the upcoming supplementary exams instead of taking extreme steps. DESK 13**

**PONNAM: Minister Ponnam Prabhakar chaired a meeting with Congress workers in Akkannapet, Siddipet district, emphasizing effective governance and party strengthening. He instructed the formation of five-member committees in every village to oversee grain procurement, ensure drinking water supply, and boost government school admissions through the 'Badi Bata' program. Additionally, he announced health camps via Siddipet Medical College and encouraged participation in the Vana Mahotsavam plantation drive. Highlighting that ₹14 crore was spent on local roads, the Minister urged cadre to protect voter lists from tampering and actively promote the government's welfare schemes to the public. DESK 9**



**SEETHAKKA: At an event in Nizamabad, Minister Seethakka and TPCC President Mahesh Kumar Goud distributed scooters, battery wheelchairs, and laptops to 140 persons with disabilities. Minister Seethakka emphasized that the "Praja Palana" government aims for the self-respect of the disabled, noting that the Revanth Reddy administration allocated ₹50 crore to the corporation in one year**

**and distributed 2,000 scooters. Corporation Chairman Muttineni Veeraiah hailed the CM as a "big brother," highlighting unique initiatives like 5% housing reservations, ₹2 lakh marriage incentives, job portals, and the "Bala Bharosa" program for corrective surgeries for children. DESK 9**

**DGP: Telangana DGP B. Shivadhar Reddy inaugurated a nine-month basic induction training program for Delhi Prisons personnel at the State Institute of Correctional Administration (SICA) in Chanchalguda. This collaborative initiative involves 381 personnel for 2026, with the first phase training 62 officials in law, psychology, and physical conditioning. Highlighting the shift toward rehabilitation and human rights, the DGP and Telangana Prisons DG Dr. Soumya Mishra emphasized that prison service is vital for inmate reformation. The event, attended by senior prison officials, also celebrated the DGP's 60th birthday, marking a significant milestone in inter-state correctional cooperation. DESK 9**

**SRIDHAR BABU: State IT and Industries Minister Duddilla Sridhar Babu inaugurated HEINEKEN Business Services India, a new 76,000-square-foot Global Capability Centre in Hyderabad's Financial District. As the world's second-largest brewer, HEINEKEN designed this strategic hub to provide global services in finance, digital technology, and analytics. The facility initially creates over 300 high-value jobs, with plans to expand the workforce to 1,600 employees. This launch further solidifies Hyderabad's status as a premier destination for international corporations. With a 150-year legacy and operations in over 70 countries, HEINEKEN's new centre marks a significant addition to the state's growing industrial landscape. DESK 10**